కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 13 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ధాన్య కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు
- ధాన్య కొనుగోలు కేంద్రాల పై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు



# బ్రోకర్ మాటలు వినడానికి ఉన్నారా...?

## డీఎంఓ, కార్యదర్శిపై సీరియస్

## ఖమ్మం మార్కెట్‌లో అక్రమాలపై కన్నెర్ర జేసిన కలెక్టర్





- రైతులను దోచుకుంటున్నా పట్టించుకోలేదని ఆగ్రహం
- మద్దతు ధర చెల్లింపులో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం..
- రైతులను మోసం చేసున వారిపై కఠిన చర్యలు
- ప్రైవేటు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి లైసెన్స్ రద్దు చేయాలి
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆకస్మికతనిఖీలో జిల్లా కలెక్టర్ వార్నింగ్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రైతులను దోచుకుంటూ మాయమాటలు చెప్పే బ్రోకర్ మాటలు వినడానికా మీరు ఇక్కడ ఉన్నది... ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందించాల్సిన బాధ్యత మీకు లేదా..? అంటూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో యధేచ్ఛగా జరుగుతున్న రైతుల దోపిడీపై ఖమ్మం జిల్లా కలెక్టర్ కన్నెర్ర చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి పంట మద్దతు ధర ఖమ్మం మార్కెట్లో రైతులకు అందకపోవడంతో డిఎంఓ అలీం, ఖమ్మం మార్కెట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి అలసత్వంతో మిగతా 2లో..

## విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం

**తెలంగాణ రాష్ట్రం తరపున ఉప ముఖ్య మంత్రి & విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

దేశ రాజధాని ఢిల్లీ నగరంలో మంగళవారం, నవంబర్, 12, 2024న కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి అధ్యక్షతన, రాష్ట్రాల & కేంద్ర పాలిత ప్రాంతాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం జరిగింది. ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్పో సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం తరపున గౌరవ ఉప ముఖ్య మంత్రి & విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్ గారు మరియు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషరఫ్ ఫరూఖి, ఐఏఎస్ గారు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ గారితో ప్రత్యేకంగా సమావేశమైన గౌరవ ఉప ముఖ్య మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు రాష్ట్రానికి సంబంధించిన వివిధ విద్యుత్ సంబంధిత అంశాలను చర్చించారు.



## ఢిల్లీలో కేటీఆర్‌తో ఎంపీ రవిచంద్ర మీడియా సమావేశం

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, విప్ దీవకొండ దామోదర్ రావులతో కలిసి ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సోమవారం సాయంత్రం దేశ రాజధాని మిగతా 2లో..

# విద్యార్థులు చదువులు ఇలా అయితే ఎలా..?

- ఏకలవ్యా పాఠశాల ఆర్‌సిఓ, ఉపాధ్యాయులను ప్రశ్నించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య
- ఏకలవ్య పాఠశాల సందర్శన
- విద్యార్థులతో పాఠాలు చదివించగా తడబడ్డ విద్యార్థులు
- పాఠశాల నిర్వహణ తీరుపై అసంతృప్తి



5

# బ్రోకర్ మాటలు వినడానికి ఉన్నారా...?

(మొదటిపేజీ తరువాయి..)

మద్దతు ధర అబాసుపాలైందని రైతులు ఆరోపించడంతో కలెక్టర్ ఆయా అధికారులపై రైతుల సమక్షంలో సీరియస్ అయ్యారు. పత్తి మార్కెట్లో రైతుల నిలువునా దోచుకుంటున్న వ్యాపారుల ఆగడాలకు ఏమాత్రం అడ్డు అదుపు లేకుండా పోవడంతో మద్దతు ధర చెల్లించకుండా పత్తిని కొనుగోలు చేసిన వ్యాపారులకు నోటీసులు పంపించి అవసరమైతే లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. గత నెల రోజులుగా పత్తి మార్కెట్లో రైతులకు జరుగుతున్న అన్యాయంపై వివిధ రాజకీయ పార్టీలు పత్తి మార్కెట్ ను సందర్శించి రైతులకు మద్దతుగా నిలిచాయి. ఈ క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ తదితరుల ను ఖమ్మం పత్తి మార్కెట్ కు పంపించి పరిస్థితిని తెలుసుకున్న ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగభాగంగా రైతుల కు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లనే మద్దతు ధర అందని ద్రాక్షలా మారిందని ఖమ్మం జిల్లా కలెక్టర్ గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం ఏ అలీం, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్



ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని, దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని, ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని, లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు. రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని, తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు
- ధాన్య కొనుగోలు కేంద్రాల పై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ధాన్య కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులతో కొనుగోలుకు సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల తహసిల్దార్లు, ఎంపిడిఓలతో ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సమీక్షించారు. మండలాల వారిగా ధాన్య కొనుగోలు కేంద్రాలు, సన్న, దొడ్డు రకాల కొనుగోళ్ళకు ఎన్ని కేంద్రాలు, కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత, వసతులు, పరికరాలు అన్ని ఉన్నవి, ధాన్యం కొనుగోలుకు వస్తుందా, సమస్యలు ఉన్నాయా అదనపు కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు.





జిల్లాలో 288888.78 ఎకరాల్లో వరి సాగుచేయగా, 664444.2 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉన్నట్లు వారు అన్నారు. మొత్తం 324 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 31008 ఎకరాల్లో వరి కోతలు జరగగా, 25672 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు అదనపు కలెక్టర్లు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల పై రైతులకు అవగాహన కల్పించాలని, తేమ శాతం, తాల్ సరిచూసుకొని ధాన్యం కేంద్రాలకు తెచ్చే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోతపై ప్రమాదాలు జరగకుండా, ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. %ూవ్శిఅజఖ్ఎ% కేంద్రాల మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని అదనపు కలెక్టర్లు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేటీఆర్‌తో ఎంపీ రవిచంద్ర మీడియా సమావేశం



(మొదటిపేజీ తరువాయి..)

ఢిల్లీ వెళ్లి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ అయిన విషయం తెలిసిందే. కేటీఆర్ ఢిల్లీ వసంత విహార్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్‌రావు, మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్, బాల్క సుమన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మతోన్మాదంతో రెచ్చిపోతున్న బిజెపి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం అర్బన్ మండల 9వ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కొత్తగూడెం గ్రామంలో షేక్ మీరా సాహెబ్ ఎర్రబోయిన గోవిందరావు బొడ్డు పద్మ అధ్యక్షతన జరిగినది ఈ మహాసభలో సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ దేశం మార్పు ఎర్రజెండా తోనే ఉంటుందని ప్రజల కష్టనష్టాలను తీర్చాలన్న వారి యొక్క జీవనస్థితిగతులను మార్పు రావాలన్నా ఈనాటి పరిస్థితుల్లో ఎర్రజెండానే ఈ పరిస్థితులను ఈ సమాజ మార్పుకి దోహదపడుతుందని అన్నారు ఈరోజు ఈ దేశంలో మతోన్మాదంతో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేసి మత విద్వేశాలు రెచ్చగొట్టి ప్రజలను కష్టాల కొలిమిలోకి నెట్టేసి బడా బూర్జోవా వ్యాపారుల లాభం కోసం పనిచేస్తుందని పేద ప్రజలను మధ్యతరగతి ప్రజలను వారి యొక్క జీవన విధానాన్ని దిగజార్చి విధానంగా ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తుంది పెట్టుబడుదారి వ్యవస్థను కొనసాగిస్తూ బూర్జహాలకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తూ రాష్ట్రాల యొక్క హక్కులను భంగం కల్పిస్తూ ఈరోజు బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని కొని ఆడారు భవిష్యత్ కాలంలో ప్రజలు మరింత చైతన్య గురించి ప్రజా పోరాటాల ద్వారా వారి యొక్క సమస్యలను పరిష్కార దిశగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకంగా ప్రజా సమూహంతో పెద్ద ఎత్తున ఎర్రజెండా నాయకత్వన పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ కళ్యాణ వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణు దొంగల తిరుపతిరావు నవీన్ రెడ్డి బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ముథం శ్రీనివాసరావు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ప్రజానాట్య మండలి కార్యదర్శి సదానందం తదితర జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు మహాసభ అనంతరం కార్యదర్శిగా కామ్రేడ్ బత్తిని ఉపేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కమిటీ 21 మందితో ఎన్నుకున్నారు.

# బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ విద్యాసంవత్సరం నుండి బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకుండా పూర్తి స్థాయి వైస్ ఛాన్సలర్‌ని నియమించకుండా తాత్సారం చేస్తుందని అన్నారు. నాణ్యమైన భోజనం అందించకుండా,కాంట్రాక్టర్లు ఏది ఇస్తే అదే తినేలాగా, చదువులలోనూ వసతులు కల్పించకుండా, నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా విద్యార్థులు ఆందోళన బాట పట్టిన ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సందర్భంలో విద్యార్థులు ఆందోళన దగ్గరకు గోడ దూకి మరి లోపలికి వెళ్ళి మేం అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు.కానీ ఇప్పటి వరకు ఈ సమస్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిష్కారం చేయలేదని చెప్పారు. తక్షణమే రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసి, నిధులు ఇచ్చి బాసర ట్రిపుల్ ఐటిని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. ఆర్మూర్ విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. బాసర ట్రిపుల్ ఐటిలో పూర్తిస్థాయి వైస్ ఛాన్సలర్ నియమించి తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

# జెన్పాక్ట్‌కు ఎంపికైన 36 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ జెన్పాక్ట్ కు తమ కళాశాల నుండి 36 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్ ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, లేఆఫ్ ల పేరుతో ఉద్యోగస్తులను తొలగిస్తున్న ఈ తరుణంలో కూడా తమ కళాశాల విద్యార్థులు చివరి సంవత్సరం మిగిలి ఉండగానే ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు. తెలంగాణా అకాడమీ ఫర్ సిల్క్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు జెన్పాక్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలో 36 మంది విద్యార్థులు తదుపరి రౌండ్కు ఎంపిక అయినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. కంటెంట్ మోడరేటర్ ఉద్యోగానికి గాను తదుపరి ఎంపిక వరంగల్ నిర్వహిస్తారని, చివరి దశలో ప్రతిభ చూపిన వారికి నెలకు 15,000 రూపాయలు అందుతాయని వారు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను వారు అభినందించారు. అర్హత సాధించిన విద్యార్థులను ఉద్దేశిస్తూ తమ కళాశాల నుండి విద్యార్థులు ఉద్యోగాలతో బైటికి వెళ్ళేలా ప్రణాళికలు రచించామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యతో పాటు ఉద్యోగం అనే ధ్యేయంగా పని చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఖమ్మం జిల్లా రిలేషన్ షిప్ ఆఫీసర్ పి. దినేష్, జెన్పాక్ట్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూట్మెంట్ టి. సామ్ సంగ్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డా పాటిబండ్ల సుదర్శన్ రావుకు ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈ నెల 03వ తేదీన డా పాటిబండ్ల సుదర్శన రావు తల్లి పాటిబండ్ల రాణి ప్రమీల స్వర్గస్తులైనారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ , వారితో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు గారు మరియు తదితరులు పాల్గొన్నారు.


## మాలలు ఐక్యం కావాలి



**కొణిజర్ల, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో మాలల ఆత్మీయ సమావేశంలో చలో హైదరాబాద్ మాలల సత్తా, బలము ప్రదర్శిం చడానికి శ్రేణులను సిద్ధము చేస్తున్న ఖమ్మం జిల్లా మాల మహానాడు 15 న ఖమ్మంలో మాల మాలవకు కోలాల మాల ఉద్యోగుల సమావేశం వరకు మాలలను చైతన్య పరుస్తూ వాక్యం చేస్తున్న ఖమ్మం జిల్లా మాల నాయకులు, ఖమ్మం టీం ఇన్చార్జి, పల్లా రాజశేఖర్, కన్వీనర్, గుంతెటి వీరభద్రం, సలహాదారులు లింగాల రవికుమార్ దామల్ల సత్యనారాయణ కొనిజర్ల మండల బాధ్యులు మోటపోతుల బాబురావు, పాగా యోనా మండల నాయకులు గ్రామ పెద్దలు, మరియు మాల ఉద్యోగుల ఖమ్మం జిల్లా అధ్యక్షులు టీం ఖమ్మం జిల్లా ఇన్చార్జి ముత్తమాల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎడ్ల పందేం పోటీలు ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

నేలకొండపల్లి మండలం " రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన "తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందా రావు,కోర్లకుంటా నాగేశ్వరరావు, కుక్కల హన్మంతరావు,బచ్చులకూర నాగరాజు, రాజేశ్వరపురం గ్రామం ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ సి, ఎస్ టి లకు అండగా కమిషన్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఎస్సి,ఎస్టిలకు తమ కమిషన్ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్, చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఐడీఓసీ లో పలు శాఖల్లో ఎస్ సి, ఎస్, టి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం ఆఫీసర్స్ గెస్ట్ హౌస్ లో టీఎన్జీఓస్, టీజీఓస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించా రు. ఎస్ సి, ఎస్ టి ప్రజలు, ఉద్యోగుల పట్ల కమీషన్ తీసుకొంటున్న తీసుకుం టున్న శ్రద్ధను కొనియాడారు. అందుకు చైర్మన్ కి కృత్జతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టి జి ఓస్ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ, డి డి విజయలక్ష్మి, మోదుగు వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు జడ్ ఎస్ జయపాల్, ఎర్రా రమేష్, రుక్మారావు, ఎం వీరన్న, అస్లాం, శంకర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఓర్సు గురువమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన గొల్లపూడి మాజీ ఉప సర్పంచ్ ఓర్సు నర్సింహారావు మాతృమూర్తి గురువమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గురువమ్మ మృతి వార్తను బీఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ఫోన్ ద్వారా నామకు తెలియజేయగా, నామ మృతురాలి కుమారుడితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నామ ఓర్సు నర్సింహారావు, కృష్ణ తో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా గురువమ్మ మృతికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్యకు మేళ్లచెరువు సత్కారం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఎల్ పీ జీ డిస్ట్రిబ్యూటర్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్య ఖమ్మం వచ్చిన సందర్భంగా ప్రముఖ సామాజిక వేత్త, ఎల్ పీ జీ డీలర్ల సంఘం తెలంగాణ రాష్ట్ర



మాజీ అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వర రావు సత్కరించారు. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్యని మర్యాద పూర్వకంగా కలుసుకున్న ఆనందాన్ని పొందానని మేళ్లచెరువు తెలిపారు. ఈ సందర్భంగా బిక్కి వెంకటయ్యకు స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించి మా అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా బిక్కి వెంకటయ్య మేళ్లచెరువు నాయకత్వ లక్షణాలు, సామర్థ్యం గురించి మరియు తెలంగాణ రాష్ట్ర యల్ పి జి అసోసియేషన్ అధ్యక్షుడిగా రాష్ట్రంలోని లోని ఎల్ పీజీ డీలర్లకు చేసిన కృషిని జిల్లా అధికారులకు పరిచయం చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఐఏఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఐపీఎస్, మరియు ఇతర అధికారులు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# వన భోజనాల విజయవంతానికి కమిటీల ఏర్పాటు

**కమ్మ మహాజన సంఘం నేతలు**

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మల కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక మసం సందర్భంగా ఈనెల 24న వన సమారాధాన (వన భోజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమ్మ మహాజన సంఘం నేతలు తెలిపారు. మంగళవారం వెలుగుమట్ల అంచీ పార్టులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రత్యేకంగా వనంలోనే వన భోజనాలు పెట్టాలనే ఆలోచనతో విమాత్నంగా ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల అటవీ ఏరులో ఎడమ వన సమారాధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా జరిగో ఈ కార్యక్రమానికి కమ్మ సోదర, సోదరముణులు



అందరూ విజయవంతం చేయాలని కోరారు. వన భోజకాల కార్యక్రమంలో ఈ ఏడాది ఆటపాటలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అలిపారు. అదేవిధంగా గ్రాచీలు కీడలైనటువంటి కబడ్డీ, వాలీబాల్, ఇతరత్రా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖమ్మల నగరం లోని అన్ని ప్రధాన సెంటర్ల నుంచి వెలుగుమట్ల పార్చుకు బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కమ్మ ప్రజాప్రతినిధులం దరిని ఆహ్వానిస్తున్నామని నిర్వహకులు తెలిపారు. ఈ సమావేశంలో నిర్వహకులు మొళ్ల సురేష్ గుడవల్లె నాగేశ్వరరావు, రావూరి సైదబాబు, చంద్ర రాలబాబు, మిక్కిలినేని నరేంద్ర, జట్ల శ్రీను పోట్ల వీరేందర్, సరిపూడి సతీష్, తూము శివ, నెల్లూరి కోటేశ్వరరావు, బోండ్ల సత్యనారాయణ తడితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థినికి ఆర్థిక చేయూత అందించిన పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

విద్యారంగంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక చేయూతనందిస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ మంగళవారం మరో విద్యార్థినికి ఆర్థిక చేయూత అందించింది. ఖమ్మం నగరానికి చెందిన గజెల్లి వెంకన్న, కృష్ణవేణి దంపతుల కుమార్తె పూజిత నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందింది. కుంచకూరి సతీష్, ఝాన్సీకుమారి పెళ్లి రోజు సందర్భముగా వారి కోరిక మరియు వారి ఆర్థిక సహకారంతో కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు చేయూత అందించాలని ట్రస్ట్ నిర్ణయించింది. పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లాకలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ చేతులమీదుగా జ్ఞాపిక తో పాటు ఇరవైవేలరూపాయల చెక్కు విద్యార్థిని పూజితకు అందజేశారు. ఈకార్యక్రమంలో పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య, విద్యార్థిని తండ్రి గజెల్లి వెంకన్న, నాగబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన గడ్డం అంజయ్య గౌడ్

- బీసీ కుల గణన పై హర్షం వ్యక్తం చేసిన అంజయ్య గౌడ్



ముదిగొండ, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహని ర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ సంఘం మధిర నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం అంజయ్య గౌడ్ అనంతరం పొంగులేటిని శాలువాతో సత్కరించి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బీసీ కుల గణన నిర్ణయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలు, బీసీ కులగ ణన పూర్తి చేయడానికి స్పష్టమైన చర్యలు తీసుకోవా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశి ంచడంతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో ఎలాంటి చిక్కులు తలెత్తకుండా ఏక సభ్య న్యాయ కమిషన్ ద్వారా వచ్చే 60 రోజుల్లోగా సమగ్ర అధ్యయనం పూర్తి చేయించాలని చెప్పారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం పొంగులేటి సారథ్యంలోని తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది అని బీసీ కుల గణన పై తెలంగాణ సర్కారు దూకుడు పెంచిందని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 60 రోజుల్లోనే కుల గణన కంప్లీట్ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్మీపురం మాజీ వార్డు మెంబర్ సయ్యద్ రఫీ తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అభిమాని కంభాలపల్లి చెన్నకిషన్ రెడ్డికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన చెన్నకిషన్ రెడ్డి మంగళవారం రాత్రి తన అభిమాన నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిశారు,ఈ సందర్భంగా ఎంపీ ఆయనకు జామ పండు తినిపించి శుభాకాంక్షలు చెప్పారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ గుట్టల బజార్ వాస్తవ్యులు రావూరి శ్రీనివాస రావు-అరుణ దంపతుల కుమారుడు నిఖిల్ వివాహం, ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం వాస్తవ్యులు యండపల్లి వీరయ్య కుమార్తె మౌనికతో ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ జూబ్లీపుర లోని స్వర్ణ భారతి కళ్యాణ మండపం లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వారి సతీమణి చిన్నమ్మ మరియు నామ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహా వేడుకలో ఆయన వెంట వైరా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, వాకదాని కోటేశ్వర రావు, నామ సేవ సమితి నుంచి పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్, రేగళ్ళ కృష్ణ ప్రసాద్, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 12:** దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలలో చదువు ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు కారకులైన పాఠశాల యాజమాన్యంపై తక్షణం చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది మంగళవారం లక్ష్మీనగరం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు వార్డెన్లు మానసికంగా వేదించడంతో పాటు తన తల్లితండ్రులను పిలిపించి అక్రమ నిందలు వేసి అవమానించి ఇంటికి పంపడంతో విద్యార్థిని మట్ట.ధనలక్ష్మి అవమానం భరించలేక పురుగుమందుసేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకుని ప్రాణాపాయ స్థితిలో ఉందని,గతంలో కూడా ఈ పాఠశాల నిర్వహణ లోపాలతో అనేకమందివిద్యార్థిని,విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని,పైఅధికారుల పర్యవేక్షణ లోపంతో ఇప్పుడు విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడే పరిస్తితి వచ్చిందనీ ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గాడి తప్పిన ఈ ఏకలవ్య పాఠశాలలో మళ్లీ మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి.రాముడు,కో కన్వీనర్ ఎమ్ డి . జానీ పాషా సీనియర్ నాయకులు కొత్తూరి.సీతారామారావు,మజీ కార్యదర్శి కణితి.లక్ష్మణ్,జిలకర.గంగరాజు,వాగే.కృష్ణ,కొమరం.చెంచయ్య,ధర్మరాజు పొడకలపల్లి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులు ఇలా అయితే ఎలా

- **ఏకలవ్య పాఠశాల ఆర్ సి ఓ, ఉపాధ్యాయులను ప్రశ్నించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**
- **ఏకలవ్య పాఠశాల సందర్శన**
- **విద్యార్థులతో పాఠాలు చదివించగా తడబడ్డ విద్యార్థులు**
- **పాఠశాల నిర్వహణ తీరుపై అసంతృప్తి**
- **పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యయత్నంపై యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి పై తల్లిదండ్రులు ఫిర్యాదు**
- **విద్యార్థుల చదువుల, ఆరోగ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని యాజమాన్యానికి ఆదేశం**









**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 12:**

దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీ నగరంలో గల ఏకలవ్య పాఠశాలలో గత నెల రోజులగా అత్యధిక మంది విద్యార్థినీ విద్యార్థులు కామెర్ల వ్యాధికి గురై ఇబ్బంది పడిన విషయంపై, పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నేపథ్యంలో ఆ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొందెం వీరయ్య మంగళవారం సందర్శించారు పాఠశాల విద్యార్థులకు త్రాగునీరు అందించే వాటర్ ట్యాంక్ ని,వంటగదిని పరిశీలించిన ఆయన తరగతి గదులలో తిరుగుతూ విద్యార్థినీ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్న ఆయన ఉపాధ్యాయులు చెప్పే పాటాలు అర్థం అవుతున్నాయా అని విద్యార్థులను అడిగారు. పలువురు విద్యార్థినీ విద్యార్థులను తమ పుస్తకాల లో ఉన్నది చదివి వినిపించాలని అయన కోరగా విద్యార్థులు అంతంతమాత్రంగానే చదువుతుండడుతుండడంతో పేద ఆదివాసి విద్యార్థులకు కల్పించే సౌకర్యాల విషయాలలో చిన్న చిన్న లోపాలు ఉన్నా విద్యను అందించే విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని పక్కనే ఉన్న ఆర్ సి ఓ ని సున్నితంగా మదలించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో తరచూ జరుగుతున్న సంఘటనలపై యాజమాన్యం దురుసు ప్రవర్తనతో విద్యార్థిని పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన విషయంపై, సిలబస్ పూర్తికాని విషయంపై వీరయ్య దృష్టికి తెస్తూ ఆర్ సి ఓ నాగార్జున రావు ని పాఠశాల ఉపాధ్యాయులను గట్టిగా నిలదీశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఆయన. ప్రశాంత వాతావరణంలో పిల్లలకు విద్యను అందించవలసిన పాఠశాలలో తరచూ ఏదో ఒక అవాంఛనీయ సంఘటనలు జరుగుతూ విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతిని సరిగ్గా చదవలేని పరిస్థితి నెలకొంటుందని నేడు జరిపిన పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులను విద్య అంశాలపై ప్రశ్నించిన సమయంలో ఏ ఒక్కరూ సంతృప్తికరంగా సమాధానం చెప్పే పరిస్థితి లేదని ఇది పాఠశాల యజమానం ఉపాధ్యాయుల తీవ్రమైన లోపమని అన్నారు. హిందీ భాష మాట్లాడే ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ఉపాధ్యాయులతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను పాఠశాలలో జరుగుతున్న లోపాలను సరిచేసి పాఠశాల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని ఆర్ సి ఓ నాగార్జున రావు ని, పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. తరచూ పాఠశాలను సందర్శించాలని దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ ని విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్యని ఆదేశించారు. అనంతరం లక్ష్మీనగరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయనకు నూతనంగా తీర్చిదిద్దిన కార్యాలయాన్ని చూపించిన తహసిల్దార్ ఉదయం వీరయ్యను సాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచినేని వినిల్ నాయకులు తెల్లం నరేష్ మాజీ సర్పంచ్ కనితి సమ్మయ్య కోడి చంటి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ యాదవ్ విద్యార్థుల తల్లిదండ్రులు మట్ట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నవ దంపతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు వినయ్ కుమార్-హన్విక (మంజుల)లకు తన ఆశీస్సులు అందజేశా రు. ఎంపీ రవిచంద్ర ముఖ్య అనుచరుడు, యాదాద్రి భువనగిరి జిల్లా తుప్రాన్ పేట మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య-మంగమ్మల కుమారు డు వినయ్ కుమార్-హన్వికల పెళ్లి రిసెప్షన్ హైదరాబాద్ హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు,బీఆర్ఎస్ యూత్ లీడర్స్ జెన్నాయికోడే జగన్మోహన్,కంభాలపల్లి చెన్నకిషన్ రెడ్డి,వెన్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, జెన్నాయికోడే చంద్రశేఖర్ బొమ్మరాతి వేణు,కేశెట్టి మహేష్ తదితరులతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులను



ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు జంగయ్య-మంగమ్మ,ఉప్పు రాజు-సరిత, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.